


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 191 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ గురువారం 08 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై జోరుగా కథనాలు

## కేటీఆర్ ఘాటైన ట్వీట్



అక్షర విజేత, తెలంగాణ : అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి.. లోక్ సభ ఎన్నికల్లో తొలిసారిగా ఖాతా కూడా తెరవలేకపోయిన భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ప్రస్తుతం దేశంలో అత్యంత సంక్షోభం ఎదుర్కొంటున్న పార్టీ అని చెప్పదు. అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కూడా అయిన కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నాలుగు నెలలుగా తిహాడ్ జైలులో ఉన్నారు. దీంతోపాటు పదేళ్ల కేసీఆర్ పాలనపై తెలంగాణ ప్రభుత్వం తవ్వకాలు చేపడుతోంది. మేడిగడ్డ కుంగడం సహా విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ జరుపుతోంది. మరోవైపు పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధికార కాంగ్రెస్ లోకి జంప్ అవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్ పై పెద్ద వదంతి మొదలైంది.

### కలిపేస్తారంటూ ఊహాగానాలు

బీఆర్ఎస్ ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి సహకరించిందని ఫలితంగానే బీజేపీకి 8 స్థానాలు దక్కాయనేది ప్రధాన ఆరోపణ. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆ పార్టీ లోక్ సభ ఎన్నికల్లో ఓటమి పాలవడమే దీనికి నిదర్శనమని అధికార కాంగ్రెస్ నేతలు విమర్శించారు. రాజకీయంగా ఇవి ఎలా ఉన్నా.. బీఆర్ఎస్ పలుచోట్ల డిపాజిట్లు కోల్పోవడంతో విమర్శలకు ఊతం ఇచ్చింది. మరోవైపు ఢిల్లీ మద్యం స్కాంలో జైలుకెళ్లిన కవితను బయటకు తీసుకురావడానికి బీజేపీతో బీఆర్ఎస్ ఒప్పందం కుదుర్చుకుందనే ఆరోపణలూ ఉన్నాయి. పలు మీడియా సంస్థలు కూడా ఈ మేరకు కథనాలు ప్రచురించాయి. గతంలో బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా పనిచేశారంటూ ఇబ్బందులు పెట్టిన ఓ జర్నలిస్టుకు చెందిన మీడియాలోనూ ఇలాంటి విలీన కథనాలు వచ్చాయి.

### బీజేపీతో సత్సంబంధాలుండడంతో

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ కథనం ఇచ్చిన మీడియా అధినేతకు జాతీయ స్థాయిలో బీజేపీతో సంబంధాలుండడంతో సంచలనంగా మారింది. ఈ మీడియా అధినేత గతంతో స్థాపించిన నెట్ వర్క్ ను బీజేపీ జాతీయ నేతలే ఆవిష్కరించారు. అయితే, తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ఆయనను టార్గెట్ చేసి బయటకు పంపించింది. విలీనం కొద్ది రోజుల్లోనే అంటూ పేర్కొనడం కూడా గమనార్హం. ఆయన అంత కచ్చితంగా చెబుతుండడంతో సంచలనంగా మారింది. కొద్ది రోజుల కిందట బీజేపీలో విలీనం అంశంపై బీఆర్ఎస్ ఒకప్పటి మిత్రపక్షం అయిన ఎంఐఎం ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

### కేటీఆర్ మండిపాటు..

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కథనాలను మరీ ముఖ్యంగా ఆ మీడియా సంస్థలో కథనం రావడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ సేవలందిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. తమపై కథనాలు రాసినవారు వెంటనే ఖండన తెలియజేయాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో నేడు, రేపు భారీ వర్షాలు..

## హెచ్చరించిన వాతావరణ విభాగం



అక్షర విజేత, తెలంగాణ : తెలంగాణలో రాగల రెండురోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం నుంచి గురువారం వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది.

గురువారం నుంచి శుక్రవారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రెండురోజులు ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 నుంచి కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ములుగు, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా జోగులాంబ గద్వాల జిల్లా ఘట్టులో 126 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

# రెజ్లర్ వినేశ్ ఫొగాట్ పతకం ఆశలు గల్లంతు..

## అధిక బరువు కారణంగా అనర్హత వేటు..!



భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ పతకం ఆశలు గల్లంతయ్యాయి. మహిళల 50 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో ఫైనల్‌కు చేరిన ఫొగాట్ భారత్‌కు పతకం ఖాయం చేసింది. ఫైనల్లో గెలిచినా ఓడినా భారత్‌కు పతకం వచ్చేది. కానీ నిబంధనల ప్రకారం ఉండాల్సిన 50 కేజీల బరువు కంటే ఆమె 100 గ్రాములు ఎక్కువగా ఉండటంతో ఆమెపై అనర్హత వేటు పడింది. అనర్హత కారణంగా ఆమె పతకం గెలిచే అవకాశం కోల్పోయింది. ఇండియన్ ఒలింపిక్ అసోషియేషన్ వినేశ్‌పై అనర్హత ఈ విషయాన్ని వెల్లడించింది. అయితే ఇంతకుమించి ఐఓఏ మరేమీ చెప్పలేదు. అయితే వినేశ్ ప్రతిభకు గౌరవం ఇవ్వాలని, చేతిలో మిగిలి ఉన్న మిగతా గేమ్‌లపై తాము దృష్టి సారిస్తున్నామని ఐఓఏ తెలిపింది.

## 12 రాజ్యసభ స్థానాలకు

# సెప్టెంబర్ 3న ఉప ఎన్నికలు

## -తెలంగాణలో ఒక స్థానానికి పోలింగ్




అక్షరవిజేత న్యూఢిల్లీ : రాజ్యసభలో ఖాళీ అయిన 12 స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. 9 రాష్ట్రాల్లో 12 స్థానాలకు సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అస్సాం, బీహార్, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, త్రిపుర రాష్ట్రాల నుంచి 10 మంది సభ్యులు లోక్‌సభకు ఎన్నిక అయ్యారు. ఇక తెలంగాణ, ఒడిశా నుంచి ఒక్కొక్కరు తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. కే కేశవరావు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన తర్వాత తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

ఈ ఉప ఎన్నికలకు సంబంధించి ఆగస్టు 14న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఆగస్టు 21. అస్సాం, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, త్రిపుర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీలోపు, బీహార్, హర్యానా, రాజస్థాన్, ఒడిశా తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు 27వ తేదీలోపు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు.

# కల్తీ ఆహార పదార్థాల నియంత్రణకు నిరంతర తనిఖీలు : ఆమ్రపాలి

అక్షర విజేత, తెలంగాణ : కల్తీ ఆహార పదార్థాల నియంత్రణకు నిరంతరం తనిఖీలు చేసేలా ఫుడ్‌సేఫ్టీ అధికారులకు ప్రతి వారం టార్గెట్స్ ఇవ్వాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట హెల్త్ అడిషనల్ కమిసనర్‌ను ఆదేశించారు. బుధవారం అడిషనల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌లతో కమిషనర్ ఆమ్రపాలి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. హోటల్, రెస్టారెంట్‌లు, స్ట్రీట్ వెండర్స్ విక్రయించే తినుబండారాలలో కల్తీ లేకుండా ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

జూనియర్ అసిస్టెంట్ నుంచి సూపరింటెండెంట్ వరకు అంతర్గతంగా బదిలీలకు కమిటీ వేసినందున, కమిటీ నిర్ణయం మేరకు నియమ, నిబంధనలు అనుసరించి బదిలీల ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. సీఆర్ఎంపీ ద్వారా లైనింగ్ , జీబ్రా క్రాసింగ్ లైన్ మార్కింగ్‌తో పాటు ఫుట్‌పాత్ లాంటివి ఏమైనా గ్యాప్‌లు ఉన్న నేపథ్యంలోను ఈ నెలాఖరు వరకు పూర్తి చేయించాలని జోనల్ కమిషనర్‌లను కమిషనర్ ఆమ్రపాలి ఆదేశించారు.

# దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో గణపతి నవగ్రహ హెూమాలు



**అక్షర విజేత, గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలో పల్లంట్ల గ్రామం లో కొలివైవున్న శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయానికి గోపాలపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గెడ మురళి అజిత్ కుమార్ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారికి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించినారు.మరియు వేద పండితులు మొక్కపాటి రాంబాబు, సురేష్ శర్మ, శేఖర్ శర్మ ఆధ్వర్యంలో గెడ శ్రీవత్స, వాగ్దేవి దంపతులు గణపతి హెూమం నవగ్రహ హెూమం మరియు వివిధ హెూమాలు నిర్వహించినారు అనంతరం పండితులు వేద ఆశీర్వాదాలు అందించినారు మరియు ఆలయ కమిటీ సభ్యులు గెడ మురళి అజిత్ కుమార్, అరుణ, దంపతులు మరియు కుటుంబ సభ్యులకు స్వామివారి పట్టు కండువాలు మరియు అమ్మవారి పట్టు వస్త్రాలు మరియు ప్రసాదాలు అందించినారు మరియు దేవరపల్లి మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కొయ్యలమూడి చిన్న బాబు సుధారాణి దంపతులు ఆలయానికి విచ్చేసి స్వామివారిని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొయ్య లమూడి వెంకటనారాయణ, రాము, ఆలయ కమిటీ సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు, ఈడుపుగంటి శివరాం ప్రసాద్, మొక్కపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# వడ్డేపల్లి బ్యాంకు రైతులకు అవగాహన కార్యక్రమం

-అందరి లోన్లు మాఫీ అవుతాయి కాస్త ఓపిక పట్టండి బ్యాంకు మేనేజర్ జ్యోతి
-రైతులు సంయమనం పాటించాలని హత్నూర ఎసై కె.సుభాష్ సూచన





**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** హత్నూర మండలంలోని వడ్డేపల్లి మంజీరా గ్రామీణ వికాస్ బ్యాంకు లో బుధవారం నాడు రైతులకు అవగాహనకార్యక్రమం నిర్వహించారు. రైతులు సంయమనం పాటించాలని హత్నూర ఎసై కె.సుభాష్ సూచించారు. అందరూ ఒకే సారి బ్యాంకు సిబ్బంది మీద పడి గుంపులు గుంపులుగా చేరి అల్లర్లు చేస్తుంటే వారు చేసే పనులకు విఘాతం కలుగుతుందని ఎసై రైతులతో అన్నారు. రైతులు ఒకేసారి గుంపులు గా బ్యాంకు లోకి రావడంతో మేనేజర్ జ్యోతి హత్నూర ఎసై సుభాష్ కి ఫోన్ చేసి బందోబస్తు అడిగారు. దింతో ఎసై పోలీసు సిబ్బందితో వడ్డేపల్లి బ్యాంకు వద్దకు చేరుకున్నారు. రైతులందరిని ఒక దగ్గరకు పిలిపించి బ్యాంకు ముందర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వడ్డెపల్లి బ్యాంకు పరిధిలో 14 గ్రామాల రైతులు 2 వేల మంది వ్యవసాయ ఋణగ్రహితలు ఖాతాదారులుగా ఉన్నార న్నారు. అందరికి లోన్లు ప్రాసెస్ చెయ్యడానికి బ్యాంకు సిబ్బందికి సమయం పడుతుందని చెప్పారు. అన్ని గ్రామాల ప్రజలు ఒకసారి బ్యాంకు పైన విరుచుకపడడం వల్ల ఎవ్వరి పని చెయ్యాలో అర్థం కాక బ్యాంకు సిబ్బంది సతమతమైపోతున్నరని ఆయన అన్నారు. సిబ్బందిని రైతులు దృష్టిలో పెట్టుకొని కొద్దిగా ఓపిక పట్టి బ్యాంకు సిబ్బందికి సహకరిస్తే కాస్త ఆలస్యం అయిన అందరికి లోన్లు అందుతాయని అన్నారు. అనంతరం బ్యాంకు మేనేజర్ జ్యోతి మాట్లాడుతూ ఎలాంటి తొందర పడాల్సిన అవసరం లేదని తమ బ్యాంకుకు 14 గ్రామాలు ఉండటం వల్ల రెండు వేల ఖాతాదారుల రుణమాఫీ తప్పకుండా అవుతదని రైతులకు భరోసాను కల్పించారు. రైతులు కొద్దిగా ఓపిక తోటి తమ సిబ్బందికి సహకరిస్తే తాము కూడా తొందర తొందరగా పనులు చేస్తామని అన్నారు. అదేవిధంగా పలువురు రైతులు బ్యాంకు మేనేజర్ కి పలు సలహాలు సూచనలు చేశారు. రోజుకు ఒక గ్రామము పూర్తి చేస్తే బాగుంటుందని చెప్పారు. చింతలచెరువు గ్రామానికి చెందిన రైతు చాపల ప్రభాకర్ బ్యాంకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, పరిసర గ్రామాల రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ తల్లిని దర్శించుకున్న సిర్పూర్ ఎమ్మెల్యే



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలోని నౌగాం బస్తీలో బుధవారం ఉదయం నూతనంగా నిర్మించిన మైసమ్మ ఆలయంలో అమ్మవారిని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు దర్శించుకున్నారు. అనంతరం కాలనీ వాసులు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, గొల్లపల్లి వీరభద్ర చారి, సిందం శ్రీనివాస్, ఎం. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలోని పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్






**అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధి :** మున్సిపల్ పరిధిలోని పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు, 23వ వార్డులలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్సిపల్ లోని వివిధ వార్డుల్లోని మున్సిపల్ పార్కుల అభివృద్ధితోపాటు వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. పార్కుల్లో యోగ బెడ్స్ ను, పిల్లలు ఆడుకునేందుకు వీలుగా వివిధ పరికరాలను సమకూర్చాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛధనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, ప్రజలను భాగస్వాములను చేసి వార్డులవారీగా పారిశుద్ధ కార్యక్రమాలను చేపట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 9వ తేదీన పార్కుల్లో పెద్ద మొత్తంలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 24వ వార్డులోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ సామ్, మామ్ పిల్లల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు బాలామృతం తో పాటు పౌష్టిక ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ టీచర్లు పిల్లల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా మేకలగండి లోని డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి సేంద్రియ ఎరువును ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తో పాటు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, కమిషనర్ జాకీర్ అహ్మద్, మున్సిపల్ కౌన్సిలర్లు ప్రభావతి, రామస్వామి లు పాల్గొన్నారు.

# బ్యాంకుల వద్ద ఉదయం నుంచి బారులు తీరిన రైతులు

-బ్యాంక్ అధికారులు తొందరగా రుణాలు ఇవ్వాలని రైతుల ఆవేదన

-మాఫీ అయిన ప్రతి ఒక్కరికి రుణాలు అందజేస్తాం మేనేజర్




**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ మొదటి విడత పూర్తయింది,రెండో విడత కొనసాగుతుంది. దీంతో కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని బ్యాంకుల వద్ద అన్నదాతల రద్దీ పెరిగింది. రుణమాఫీ జరిగిందా లేదా మళ్లీ క్రాఫ్ లోన్ తీసుకోవచ్చా అంటూ వారికి కావలసిన వివరాలను తెలుసుకునేందుకు ఉదయం 7 గంటల నుంచే బ్యాంకుల వద్ద భారీగా రైతులు వచ్చి చేరుతున్నారు. మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు వద్ద రైతులు అధిక సంఖ్యలో ఉదయం నుంచి వేచి ఉంటున్నారు. సందర్భంగా రైతులు మాట్లాడుతూ రోజుల తరబడి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నామని తెలిపారు. ఈ విషయంపై ఎసిబి బ్యాంక్ మేనేజర్ మోహన్ రావుకు కోరగా రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని రుణమాఫీ అయిన ప్రతి ఒక్కరికి రుణాలను అందజేస్తామని తెలిపారు. రద్దీ విపరీతంగా ఉండటం వల్ల ప్రతిరోజు 50 నుండి 100 మందికి రుణాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. కొత్త పాసుబుక్, కొత్తగా రుణాలు పొందే వారికి రద్దీ తగ్గిన తర్వాత నెల రోజులు తర్వాత ఇస్తామన్నారు.

# గ్రామాల్లో మొక్కలు నాటాలి - పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి.. ఎమ్మెల్యే



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని కందర్ పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతారావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలందరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. చెట్లే మానవాళికి జీవనాధారమని పేర్కొన్నారు.దీంతోపాటు గ్రామ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ్నాథ్ పటేల్, పార్టీ అధ్యక్షులు గంగాధర్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ సంజు పటేల్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, యువ నాయకులు సాయిని అశోక్, మంచి యోగేశ్వర్,ఎంపీడీవో గోపాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బేకరీ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు



**అక్షర విజేత వడ్డేపల్లి :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం పరిధిలోని శాంతినగర్ పట్టణంలో డీలర్ శీను ఆహ్వానం మేరకు నూతన బెస్ట్ బేకరీ షాప్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ విజయుడు ను బొక్కే ఇచ్చి,పూలమాల శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరుణసూరి,మధుసూదన్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హర్యానా రాజ్ భవన్ లో గవర్నర్ బండారు దత్తాత్రేయను మర్యాద పూర్వకంగా కలిసిన వేముల మహేందర్ గౌడ్



**అక్షర విజేత న్యూస్,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** హాలో బీసీ.. ఛలో అమృత్ సర్ కార్యక్రమంలో భాగంగా హర్యానా రాజ్ భవన్ లో గవర్నర్ బండారు దత్తాత్రేయను మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ల నేతృత్వంలో బీసీ సంక్షేమ సంఘం డెలిగేట్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లను సాధించేందుకు నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తూ..దేశం నలుమూలల బీసీ ఉద్యమాన్ని వ్యాప్తింపజేసిందుకు కంకణ బద్ధుడైన జాజుల శ్రీనివాస్ గౌడ్ వెంట నడుస్తున్న ప్రతి బీసీ ముద్దుబిడ్డ చరిత్రపుటల్లో నిలిచిపోతారని వారిని అభినందించారు. మీరు ఎత్తుకున్న బీసీ జెండాను..ఈ పోరాటాన్ని విజయ తీరాలకు చేర్చి..బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాలలో రిజర్వేషన్లను చట్టసభల్లో సాధించి.. బీసీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్నారు. అనంతరం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను కలిసిన బీసీ సంక్షేమ సంఘం డెలిగేట్స్ కు అయన తేనేటి విందును ఇచ్చారు.

# గుడ్-టచ్ బ్యాడ్-టచ్ అవగాహన కార్యక్రమం : ఎస్.ఐ.ఎస్.సుమన్



**అక్షర విజేత చిలకలూరిపేట :** స్పర్శలోని తేడాలను కనిపెట్టాలని, పట్టణ ఎస్.ఐ. ఎస్.సుమన్ అన్నారు. పట్టణంలోని సెయింట్ చార్లెస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు, గుడ్-టచ్ బ్యాడ్-టచ్ అనే అంశం మీద సోషల్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్.మేరీ విమల అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ ఎస్సై మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, తినుబండారాలు తీసుకోరాదని, గుడ్-టచ్ బాడ్-టచ్ మరియు ఫోక్సు చట్టంపై అవగాహన కల్పించారు. తదనంతరం మహిళా పోలీసుల ఆధ్వర్యంలో గుడ్-టచ్ బ్యాడ్-టచ్, సైబర్ క్రైమ్, ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ నెంబర్స్ కు సంబంధించిన పోస్టర్స్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్. సుందరి, ఉపాధ్యాయుడు షేక్. జాఫర్, మహిళా పోలీసులు కే. శ్రీరంజని, జి.సౌమ్య, ఓ. రేచల్, ఆర్. శరణ్య, జి.శ్రీదేవి, ఈ.బసవలీల, వి. రేణుక, ప్రైవేటు ఉపాధ్యాయులు అంజయ్య, సుబ్బారావు,లూర్దు మనీ, హిమబిందు, ఇందిరా, అరుణ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# ఈ అవస్థలు తీరేది ఎన్నడో? ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ప్రజలు





**అక్షర విజేత, గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే రహదారి మరి అధ్వానంగా తయారయింది. చిన్నపాటి వర్షానికి సైతం సిమెంట్ రోడ్డుపై వర్షపు నీటికి, మురుగునీరు, తోడే రోడ్డుపై ప్రవహించడంతో ఈ పాఠశాలకు వెళుతున్న 500 మంది విద్యార్థులు నిత్యం ఇదే మార్గంలో ప్రయాణం చేస్తున్న ప్రజలు నాన అవస్థలు పడుతున్నారు. రెండు దశాబ్దాల క్రితం సిమెంట్ రోడ్డు నిర్మించారు, కానీ రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ నిర్మించకపోవడంతో వర్షం కురిసినప్పుడల్లా సిమెంట్ రోడ్డు సైతం చెరువులను తలపిస్తున్నాయి. ఈ విధంగా ఈ మార్గం ఉంటే వర్షాకాలంలో బడికి వెళ్లాలంటే ఎలా వెళ్లాలి అంటూ విద్యార్థులు వాపోతున్నారు. అసలే వర్షాకాలం దీంతో స్కూల్ కి వెళ్లి మార్గం ఈ విధంగా ఉంటే విద్యార్థులు రోగాలు బారిన పడిపోతారంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి వస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు కనీసం ఈ రోడ్డు దుస్థితిపై దృష్టి పెట్టకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది . ఇప్పటికైనా.ఈ మార్గం పై ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టి పెట్టి. , స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# అడుక్కుంటే వచ్చేది బిచ్చం.. పోరాడితే వచ్చేది రాజ్యాధికారం

**-పంజాబ్ లోని అమృత్ సర్ లో జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్ లో వేముల మహేందర్ గౌడ్**



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మనం అగ్రవర్ణాలకు ఓట్లు వేసి అడుక్కుంటే వాళ్లు వేసేది బిచ్చమేనని..పోరాడితే వచ్చేదే రాజ్యాధికారమని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాల పల్లి జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. బుధవారం పంజాబ్ రాష్ట్రం అమృత్ సర్ లోని గురు నాన్నకు యూనివర్సిటీలో జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడారు. ఓట్లు మావే..సీట్లు మావే..రాజ్యాధికారం మాదే..అనే నినాదంతో గత నాలుగు దశాబ్దాలుగా బీసీ ఉద్యమాలను కొనసాగిస్తూ..బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా..బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనన్న నేతృత్వంలో..బీసీలమంతా ఏకమై పార్టీలకతీతంగా, కులాలకతీతంగా మన ఓట్లు మనమే వేసుకోవాలని..తద్వారా ఆశించే స్థాయిలో ఉన్న బీసీలం..శాసించే స్థాయికి వస్తామన్నారు. జనగణనలో బీసీల కులగణన చేపట్టే వరకు నిరంతర పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**-డాక్టర్ నాగేశ్వరావు పోగ్రాం ఆఫీసర్**





**అక్షర విజేత మరిపెడ:-** వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ నాగేశ్వరావు పోగ్రాం ఆఫీసర్ తెలిపారు. బుధవారం మరిపెడ ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న తానంచెర్ల, బురహానపురం ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. డాక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలనా పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు అదేవిదంగా దోమల నిర్మూలన మరియు సీజనల్ వ్యాధుల పై తగిన సూచనలు సలహాలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత మురుగు కాలువల్లో మురుగునీరు నిల్వ కుండ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మురుగు కాలువల్లో మురుగునీరు ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయ్యాలన్నారు దోమల వల్ల మలేరియా, చికెన్ గునియా, డెంగ్యూ, పైలేరియా, వంటి వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ కోసం సర్వే నిర్వహించి అంటీ లారెల్ నీటి తొట్లలో మరియు టైర్లు. కూలర్లు, ప్లాస్టిక్ కంటెయినర్లు నీరు నిల్వ లేకుండా చేయాలన్నారు . ప్రతి ఒక్కరు కూడా సీజనల్ రోగాలపై అప్రమత్తంగాఉండి, రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, సూపెర్వైసోర్ సుదర్శన్, లక్ష్మి,ఝాన్సీ, ఏఎన్ఎం లలిత, రోజమణి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కుల బాంధవులచే ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు దండె రాజయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని చేనేత విగ్రహం వద్ద చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారుమున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూంరెడ్డి, వైస్ చైర్మన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి-సాంబయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి నేతన్న విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు దారాన్ని వస్త్రంగా మలిచి ఈరోజు ప్రపంచానికే వన్నే తెచ్చిన చేనేత నేతన్న కార్మీకులు కష్టపడుతున్న తీరును వారు కొనియాడారు.అధ్యక్షులు దండె రాజయ్య మాట్లాడుతూదసరా బతుకమ్మ చీరలు తయారు చేసిన నేతన్న కార్మీకులకు ఈరోజు వరకు కూడా బిల్లులు రాలేదని, వెంటనే బిల్లులు విడుదల చేసి వారిని ఆదుకోవాలని చెప్పారు. సంక్షేమ పథకాలు, నేతన్న ఫించన్లు త్వరగా ఇయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా పద్మశాలి ప్రధాన కార్యదర్శి వల్లాల క్రిష్ణహరి, కౌన్సిలర్ మహేశుని సంధ్య మల్లేశం, దండె జమున క్రిష్ణ, ఎలిగేటి తిరుపతి, దండె లింగన్న, దూస రాము, దూస లక్ష్మినర్సయ్య, సిరిపురం చిన గంగారాం, వల్లాల నగేశ్, బోగ హరికిషన్, సిరిపురం మల్లేశం, చేనేత సహకార సంఘం అధ్యక్షులు అనుమల్ల నర్సయ్య, క్యాతం పురుషోత్తం,మారంపెల్లి నాగభూషణం, కళ్యాణడపు శ్రీనివాస్, మంచికట్ల విఠల్, దూస కైలాసపతి, ఎనగందుల మల్లేశం, దండె శ్రీనివాస్, బొద్దుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**అక్షర విజేత ముదిగొండ:-** ఆర్థిక ఇబ్బందులతో మందనపు నాగేశ్వరరావు అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన ముందనపు నాగేశ్వరరావు (45) కొంతకాలంగా కుటుంబంతో కలిసి ఖమ్మంలో నివాసం ఉంటున్నారు. నాగేశ్వరరావు ముదిగొండ, నేలకొండపల్లి పరిసర ప్రాంతంలలో కేబుల్ ఆపరేటర్ గా పని చేస్తు జీవనం సాగిస్తున్నారు. కాగా కొంతకాలంగా నాగేశ్వరరావు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ మంగళవారం అర్ధరాత్రి ముదిగొండ మండల పరిదిలోని సువర్ణాపురం గ్రామ సమీపన జాతీయ రహదారి పక్కన ఉన్న పత్తి చేను లోని మామిడి చెట్టుకి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు తండ్రి మందనపు నిరంజన్ ఫిర్యాదు మేరకు స్థానిక యస్ఐ గజ్జెల నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్ ను బాధితులకి అందచేసిన ధరూర్ ఎస్ ఐ వేణు గోపాల్ గౌడ్




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి : నాలుగు నెలల క్రితం గట్టేపల్లి గ్రామానికి చెందిన దేశుమ్క్ రాజేందర్ రావు హాస్పిటల్ కోసం ధరూర్ కి వచ్చి మెడికల్ షాప్ దగ్గర మందులు తీసుకుంటుండగా తన ఫోన్ చొరికి గురి అయినట్లుగా, చింతకుంట గ్రామానికి చెందిన పట్లొల్ల శ్రీనివాస్ రెడ్డి మొబైల్ చోరీ అయినట్లుగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందగా" సి ఇ ఐ ఆర్" సాంకేతిక పరిజ్ఞానం తో పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను గుర్తించి, స్వాదినపర్చుకొని బుధవారం బాధితులకు అందజేసినట్లుగా ధరూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



అక్షరవిజేత, శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. సాక్షిగణపతి స్వామివారికిపంచామృతాలతోనూ,పలుఫల ోదకాలతోనూ, హరిద్రోదకం, గందోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించటం జరిగింది.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట



అక్షర విజేత ఎర్రుపాలెం: వర్షాలు సమృద్ధిగా పడటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ రైతులు ముబ్బరంగా వ్యవసాయ పనులు ప్రారంభించి ఉంటంతో వర్షాభావ పరిస్థితుల ను గమనించి విద్యుత్తు ప్రమాదాల బారిన పడకుండా మోటార్లకు కెపాసిట్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని,విద్యుత్ ట్రాన్స్ఫర్ ఫారములు కాలిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,అదేవిధంగా రైతులు మోటర్లు ఎత్తుతగ్గులు విద్యుత్ సరఫరాతో మోటర్లు కాలిపోకుండా కెపాసిటర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని మదిర సభ డివిజన్ ఏడిఈ ఎం అనురాద ఎర్రుపాలెంమండలం జమలాపురం రెవిన్యూ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో బుధవారం ఈ సూచనలను రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎర్రుపాలెం సెక్షన్ ఏఈ జి. అనుష,సబ్ ఇంజనీర్ చీనా, లైన్ ఇన్స్పెక్టర్ మౌలానా విద్యుత్ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## వడ్డెపల్లి లో "స్వచ్ఛదనం పచ్చదనం" కార్యక్రమం

-పాల్గొన్న మాజి జడ్పీటిసి సభ్యురాలు మచ్చ శశికళ, మాజి సర్పంచ్ ముక్కగల్లా స్వరూప -ఇండ్లలో ఉన్న పెంపుడు కుక్కలతో పాటు వీధి కుక్కల సమాచారం ఇవ్వండి -గ్రామ ప్రజలను కోరిన పంచాయతీ కార్యదర్శి అలేఖ్య





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : వడ్డెపల్లి లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్ర మం లో భాగంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటిసి సభ్యురాలు మచ్చ శశికళ మరియు మాజి సర్పంచ్ ముక్కగల్లా స్వరూప పాల్గొని మొక్కలు నాటారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అలేఖ్య ఆధ్వర్యంలో గ్రామంలో శానిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామం లొ ఉన్న వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ తొ శుభ్రం చేసి ప్రజలు ఎలాంటి జబ్బుల భారిన పడకుండా తగు చర్యలు తీసుకున్నారు. గ్రామంలో కుక్కల బెడద నుండి రక్షణ పొందేంకుకు గ్రామ ప్రజలు సహకరించాలని కార్యదర్శి ప్రజలను కోరారు తమ ఇండ్లలో ఉన్న పెంపుడు కుక్కలతో పాటు వీధిలో ఉన్న కుక్కల సమాచారం ఇవ్వాలని ఆమె ప్రజలకు సూచించారు. ఇంకా గ్రామంలో అంతటా బ్లీచింగ్ చల్లే కార్యక్రమం చెయ్యనున్నట్లు ఆమె తెలిపారు. గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో విరిగిన చెట్ల శకలాలను జెసిబి సహాయంతో తొలగించారు.

## పర్యావరణ పరిరక్షణకే స్వచ్ఛదనం- పచ్చదనం

### -పిఏసిఎస్ డైరెక్టర్ కుపెదర్ రెడ్డి..



అక్షరవిజేత,కంగ్టి : మానవ మనుగడకు పర్యావరణమే కీలకమని పర్యావరణాన్ని కాపాడుకోవడానికే "స్వచ్ఛదనం- పచ్చదనం" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పిఏసిఎస్ డైరెక్టర్ కుపెదర్ రెడ్డి , ఎంపీడీఓ సత్యయ ఎంపీఓ సుభాష్ అన్నారు. కంగ్టి మండలంలోని దేగుల్ వాడి గ్రామ పంచాయతీలలో "స్వచ్ఛదనం -పచ్చదనం" కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీలలో గ్రామసభ నిర్వహించి, గ్రామాలలో స్వచ్ఛదనం పచ్చదనంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని మన ఇంటి పరిసరాలలో మొక్కలను నాటాలని కోరారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నివారించాలని సూచించారు. వన మహోత్సవ కార్యక్రమం లో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపాల్ రేఖరాణి , బసి రెడ్డి , యువకులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలే యాదయ్య పై అనవసరమైన ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

-ఎమ్మెల్యే యాదయ్య మృదు స్వభావి
-చించల్ పెట్ గ్రామ అభివృద్ధి చేసింది ఎమ్మెల్యేనే
-గ్రామ ప్రజలందరూ ఒక కుటుంబం లాంటివారు
-ప్రజల మధ్య చిచ్చు పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు
-ఎమ్మెల్యే కాలె యాదయ్య తనయుడు కాలే చంద్రకాంత్




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి : చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పై అనవసరమైన ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే తనయుడు కాలే చంద్రకాంత్ అన్నారు. బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తనయుడు కాలే చంద్రకాంత్ వికారాబాద్ జిల్లా నవాబు పెట్ మండల పరిధిలోని చించల్ పెట్ గ్రామంలో ఉన్న తమ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మృదుస్వభావి అని గ్రామంలో ఉన్న ప్రజలందరిని తమ కుటుంబ సభ్యులుగా చూసుకునే వ్యక్తి అని ఆయన అన్నారు. చించల్పేట్ గ్రామ అభివృద్ధికి ఎన్నో నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత యాదయ్యకే దక్కుతుందని అన్నారు. కొందరు స్వార్థపరులు కొంతమంది ప్రజలను రెచ్చగొట్టి గ్రామంలో చిచ్చు పెడుతున్నారని ఘాటుగా స్పందించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య పేరు చెప్పుకొని ఎంత సంపాదించారో అందరికీ తెలుసని, అలాంటి వ్యక్తి గ్రామ ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎవరైనా ఎమ్మెల్యే యాదయ్యను వ్యక్తిగతంగా దూషిస్తే సహించే ప్రసక్తే లేదని, అలాంటి వ్యక్తులను విడిచిపెట్టమని అన్నారు. ఒక కుటుంబం లాగా ఉన్న ప్రజల మధ్య గొడవ పెట్టడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య ను తిడితే గొప్ప వారం అవుతాం అనేది వారి అజ్ఞానమని, అలాంటి వ్యక్తులకు గ్రామ ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ ప్రజలందరూ కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కష్టపడి పనిచేయాలి ఎమ్మెల్యే



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని బండయప్ప కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. సర్పంచులు,ఎంపీటీసీలు జడ్పీటీసీలు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే ఉండాలన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు మొదట ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులంతా ఒక కుటుంబంలా కలిసిమెలిసి పనిచేయాలని,గ్రూపు రాజకీయాలు చేస్తే వారిపై చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లికార్జున్ అప్ప, పార్టీ అధ్యక్షులు దెర్పల్ గంగాధర్, పిసిసి డెలిగేట్ విట్టల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ్నాథ్ పటేల్, యూత్ నాయకులు సుదీర్ చోప్రా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేమిడిచర్ల లో 780 గ్రాములు గంజాయి పట్టుకున్న.ఎస్సై వెంకటేష్ కు రివార్డ్




అక్షర విజేత ఎర్రుపాలెం: ప్రభుత్వం నిషేధిత మత్తుపదార్థాలను విక్రయించిన కొన్న చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ వెంకటేష్ హెచ్చరించారు.మధిర సర్కిల్ పరిధిలోని ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల సమీపంలో ఎర్రుపాలెం ఎస్సై నమ్మదగ్గ సమాచారంతో వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వస్తున్న ముగ్గురు వ్యక్తులను అనుమానస్పదంగా తనిఖీ చేయగా వారి వద్ద 780 గ్రాముల గంజాయి దొరికినట్లు ఎస్సై తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సీలేరులో మధు అనే వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి మధిరకు తరలిస్తున్నట్లు తమ్మిశెట్టి ఏసోబు,రామ్ శెట్టి యుగంధర్, భూక్య అనూష్ తెలిపారు నిందితులను అరెస్ట్ చేసి అదుపులో తీసుకొని వారి వద్ద నుంచి ఒక మోటార్ సైకిల్, రెండు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు.ఈ సమాచారం తెలుసుకున్న మధిర సీ ఐ మధు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిషిద్ధ గంజాయి అమ్మితే పీడ్ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.యువత ఎక్కువగా గంజాయి వైపు ముగ్గు చూపుతున్న తరుణంలో తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచాలని సూచించారు.కొన్ని కొత్త తరహా గన్ సాయి టెస్టింగ్ మిషన్ కూడా వచ్చేయని త్వరలో వీటిని ప్రారంభించడం జరుగుతుంది.గంజాయిని అతి చాకచక్యంగా పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఎర్రుపాలెం ఎస్సై వెంకటేష్ ను అభినందిస్తూ రివార్డు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు

# చేనేత దుస్తులు ధరిద్దాం చేనేత కార్మికులను కాపాడుదాం

## – జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్





**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :** చేయి చేయి కలిపి చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు.

బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా చేనేత సంస్థ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవంఘనంగా నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ హాజరయ్యారు.జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా చేనేత వస్త్రలతో వివిధ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఫ్యాషన్ షో నిర్వహించారు. జాతీయ చేనేత దినోత్సవ పురస్కరించుకొని వివిధ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీద ప్రశంసా పత్రం , మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో గద్వాల చేనేత కార్మికులకు పుట్టినిల్లగా గద్వాల పేరు ప్రసిద్ధి చెందినదని గద్వాల అంటే చేనేత చీరలకు ఎంతో ప్రాధాన్యత దక్కిందని తెలిపారు. ఎన్నో ఏళ్ళుగా చేనేత కార్మికులు చేనేత వస్త్రాలను, చీరలను తయారు చేస్తూ వాటితో ఎంతో మంది జీవనాన్ని కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు .గత ప్రభుత్వంలో చేనేత కార్మికులకు అనేక రకాలమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని ఈ ప్రభుత్వంలో కూడా చేనేత కార్మికులకు అంతే ప్రాధాన్యత లభించే విధంగా కృషి చేసి గద్వాల హ్యాండ్లూమ్ పార్క్ ను త్వరలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నిర్మాణం చేసి చేనేత కార్మికులకు అన్ని విధాలుగా అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల అంటే చేనేత కార్మికులచే ప్రసిద్ధి చెంది పట్టు చీరల పేరుగా గుర్తింపు పొందడం జరిగిందని నేను గద్వాలకు వచ్చిన వెంటనే కర్ణాటక,మహారాష్ట్ర వంటి ప్రాంతాలలోని మా బంధువులు గద్వాల పట్టు చీరలకు ప్రసిద్ధి అని తెలపడం జరిగిందన్నారు. నేటి యువత భవిష్యత్తులో చేనేత రంగాన్ని కాపాడుకునే విధంగా కృషి చేయాలని చేనేత కార్మికులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉండే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రస్తుతం ఫ్లిప్ కార్డు , అమెజాన్, వంటి వ్యాపార సంస్థలు కూడా గద్వాలలో తయారు చేసిన చేనేత వస్త్రాలు పట్టుచీరలు అమ్మే విధంగా ప్రభుత్వం తరఫున మాట్లాడి భవిష్యత్తులో ప్రపంచ దేశాల్లో కూడా గద్వాలలో తయారు చేసిన వస్త్రాలను కొనుగోలు చేసే విధంగా వాటి ప్రాధాన్యత పెంచే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ లోకల్ బాడీ కలెక్టర్ , జిల్లా చేనేత అధికారి గోవిందు, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, కౌన్సిలర్స్ నరహరి శ్రీనివాసులు, సాయి శ్యామ్ రెడ్డి, రామకృష్ణ శెట్టి, రిజ్వాన్, చేనేత కార్మికుల సంఘం అధ్యక్షులు రామలింగేశ్వర్, నాయకులు కురుమన్న, అజయ్, ఫయాజ్, పూడూరు చిన్నయ్య, వివిధ శాఖల అధికారులు , చేనేత కార్మికులు, విద్యార్థులు విద్యార్థినీలు పాల్గొన్నారు

# 25 సంవత్సరాల నుండి ఒకే స్థలంలో వినాయక మండపం

## -స్థానిక ఎమ్మెల్యే మాపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు
## -చించల్పేట్ గ్రామంలో వినాయక మండపం కూల్చివేత పై రెండవ రోజుకు చేరిన నిరాహార దీక్ష
## -వెంటనే సమస్యను పరిష్కరించి తగిన న్యాయం చేయాలి
## -గొల్ల కురుమ సంఘం ప్రజలు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య మాపై కావాలని కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని చించల్పేట్ గ్రామానికి చెందిన గొల్ల కురుమ సంఘం నాయకులు అన్నారు. బుధవారం చించల్పేట్ గ్రామానికి చెందిన గొల్ల కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ, చించల్పేట్ గ్రామంలో గొల్ల కురుమ కులాలకు చెందిన ప్రజలు గత 20 సంవత్సరాలుగా గ్రామంలో వినాయక మండపం ఏర్పాటు చేసి నిత్యం పూజలు చేసుకుంటూ అక్కడ మండపం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సొంత గ్రామమైన చింతల్ పేట్ ప్రజల పై ఇంత నిరంకుశంగా వ్యవహరిస్తున్నాడు అర్థం కావడంలేదని వారు అన్నారు. గత సంవత్సరం ఇదే విషయంపై పై అధికారుల దగ్గరికి వెళితే రెండు భాగాలకు విభజించి డ్వాక్రా మహిళ భవనానికి సగభాగం, వినాయక మండపానికి సగ భాగంగా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు అయితే దీనిపై వినాయక పండగ దగ్గర్లో ఉండడంతో నవాబుపేట మండల పోలీస్ స్టేషన్ పరిధిలోకి వెళ్లి అధికారులతో మాట్లాడితే ఎలాంటి స్పందన రాకపోవడంతో మండపం దగ్గర పిల్లర్ గుంతలు తీసి పుట్టింగ్లు వేయడంతో ఎమ్మెల్యే అనుచరులు వచ్చి పూర్తిగా ధ్వంసం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే మాపై దాడి చేస్తూ ఎన్నికలలో మీరు ఎవరు కూడా మా నాయకుడికి ఓట్లు వెయ్యలేదు అని గొడవకు దిగారని, అడ్డం వచ్చిన వారిని చితకబాదారని యన్నారు. దీనిపై స్పందించని పోలీసులు ఇప్పటివరకు ఫిర్యాదు చేసిన ఎవరిని కూడా అరెస్టు చేయలేదనీ, అందువల్లనే గత రెండు రోజులుగా వినాయక మండపం స్థలంలో నిరాహార దీక్ష చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దయచేసి వెంటనే దీనిపై మండల నాయకులు అధికారులు స్పందించి వెంటనే గొల్ల కురుమ సంఘాలకు న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు. మాకు సపోర్ట్ చేయడానికి వచ్చే వారిపై దౌర్జన్యంగా బెదిరింపులకు గురి చేస్తున్నారని దానివల్లనే గ్రామంలోని ఎలాంటి సంఘాల వాళ్ళు వచ్చి సపోర్ట్ చేయలేకపోతున్నారని ఎమ్మెల్యే అంటే భయపడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్న నాయకులను వెంటనే అరెస్టు చేయాలని పేర్కొన్నారు. 40 కుటుంబాలు ఇక్కడే ఎలాంటి శుభకార్యాలైన ఇక్కడ చేసుకుంటామని అన్నారు. వినాయకుడి మండపం దగ్గర డ్వాక్రా మహిళ గ్రూపు భవనాన్ని కట్టకుండా వేరే స్థలంలో కట్టుకుంటే అందరికీ బాగుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం సభ్యులు పి అంజయ్య, డి అనంతయ్య, పి శ్రీశైలం, ఏ భీమయ్య, బి అశోక్, విజయ్, కృష్ణ,మహిపాల్, శ్రీశైలం, బీ ఫర్మయ్య, ఏ రమేష్, ఏ నవీన్, జి సుధాకర్, పి ప్రవీణ్, కే పవన్, గొల్ల సుమ సంఘానికి చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మన్నేవాగుపై వెంటనే బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలి

## -పొంచి ఉన్న ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలి




**అక్షర విజేత/మరికల్/ధన్వాడ/ :** పేట జిల్లా ధన్వాడ మండల కేంద్రాని యంనోనిపల్లి నుండి కంసాన్ పల్లి కి వెళ్లే దారిలో ఉన్న మన్నేవాగు కురుస్తున్న వర్షాలకు ఉదృతంగా ప్రవహిస్తా ఉన్నది.కాబట్టి రాకపోకలకు చాలా ఇబ్బంది అవుతాఉన్నదని ప్రజలు వాపుతున్నారు.కాబట్టి సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే చొరవచూపి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా వెంటనే బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని కొరుకుతున్నారు. ఈ విషయమై గ్రామస్తులు కాశినాథ్ రెడ్డి,సచిన్,సూతరి హన్మంతు,చెన్నయ్య, మోసట్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్ఛదనంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమంలో ఐదు రోజులపాటు ప్రజలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం గణపురం మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్ఛదనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం మండలం లోని మెయిన్ రోడ్డు మార్గాన కొద్దిసేపు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చీపురు చేతపట్టి రోడ్డుపై ఉన్న చెత్తను శుభ్రం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. స్వచ్ఛమైన పర్యావరణాన్ని యథావిధిగా ముందు తరాలకు అందించాలని అన్నారు. పచ్ఛదనం పరిశుభ్రత తో గ్రామాలు విరాజిల్లినప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

### లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో గణపురం మండల పరిధిలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు అనంతరం లబ్ధిదారులందరికీ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం



**అక్షరవిజేత,టేక్మాల్ :** మండల పరిధిలోని బొడ్మట్ పల్లి పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి బదిలలపైవెళ్లిన ఉపాధ్యాయులకు అంకితభవం తో ఉపాధ్యాయ బృందం ,పాఠశాల కమిటీ, గ్రామస్తులు , శాలువా పూలమాల మెమొంటో తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత మాట్లాడుతూ అన్ని వృత్తులలోకెల్ల ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి ఇటువంటి వృత్తిలో ఈ పాఠశాలలో సుదీర్ఘకాలంగా సేవలు అందించి మరో పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించుకోవడం మనందరి గురుతర బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ కృష్ణ, మండల్ నోడల్ ఆఫీసర్ విశ్వనాథం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోటంగారి యాదమ్మ, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు ఎండి అబ్దుల్ సాజిద్ పాష, తాజా మాజీ సర్పంచ్ కలాలి స్వరూప దశరథ గౌడ్, అల్లాదుర్గం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ధనుంజయ, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు,కృష్ణ ,ఇందిరా,శివ శంకర్,అర్చన,రాధిక,రాణి ,స్వప్న ,లత,అశోక్,దశరథ్,పరుశురాం, రాజు,ప్రవీణ్ గ్రామ పెద్దలు,రవిశంకర్, అంజయ్య ,బాలయ్య,శంకరయ్య,నగేష్,నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డులో పడుకున్న మేకలు

-ప్రయాణం చేయడానికి ఇబ్బంది పడుతున్న వాహనదారులు

-మేకల యజమానికి ఇంత నిర్లక్ష్యమా అంటున్న ప్రజలు

-అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డుపై మేకలు నిల్వకుండ చూడాలంటున్న ప్రజలు




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ డిపో ఎదురుగా నడిరోడ్డుపై మేకలు దర్జాగా పడుకున్న దృశ్యం ప్రయాణికులను ఆశ్చర్యానికి గురిచేసింది. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ డిపో, డి.ఎస్.పి కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రధాన రోడ్డులో మేకలు గుంపులు గుంపులుగా పడుకొని ఉండటంతో ప్రయాణికులు ఇబ్బందుల పాలు అయ్యారు. వికారాబాద్ జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్, పరిగి, కలెక్టర్ కార్యాలయానికి, ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలు ఇదే ప్రధాన రహదారి గుండా వెళ్తూ ఉంటారు. ఎల్లప్పుడూ బిజీగా ఉండే ప్రధాన రహదారి మీద మేకలు ఉండడంతో ప్రయాణికులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.మేకల యజమాని రోడ్డుపై మేకలను వదలడం ఏంటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడు రద్దీగా ఉండే ప్రధాన రహదారి మీద గుంపులు గుంపులుగా మేకలు ఉండడంతో అటు నుండి వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని మేకల యజమానితో మాట్లాడి ప్రధాన రహదారి మీద మేకల గుంపు ఉండకుండా చూడాలని ప్రయాణికులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రధాన రహదారి మీద గుంపులు గుంపులుగా మేకలు ఉండడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రజలు అనుకుంటున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి

-మరికల్ తాసిల్దార్ కి వినతి పత్రం.



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ/ :** మరికల్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చినటువంటి అవాగ్ధానాలను వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు పి రామాంజనేయులు డిమాండ్ చేశారు అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇచ్చిన తర్వాతే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రైతు రుణమాఫీ చేయాలని వ్యవసాయ కార్మికులకు 12,000 రూపాయలు స్కాలర్ ఫీజులు ఫీజు రీయింబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించాలి ధరణి సమస్యను పరిష్కరించాలని అన్నారు డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 8 తేది చలో కలెక్టరేట్ కార్యక్రమంలో మరికల్ మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకుల అబ్దుల్లా, జెసిపి డ్రైవర్ వర్కర్స్ యూనియన్ మండల సెక్రెటరీ రామ్మోహన్,రాజు,గొల్లగోపి, అనంధ్,లు పాల్గొన్నరు.

# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని సందర్శించిన మండల ప్రత్యేక అధికారి



**అక్షర విజేత తెలంగాణ :-** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపడుతున్నటువంటి స్వచ్ఛతను పచ్చదనం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు మొక్కలు నాటే కార్యక్రమాన్ని పిట్లం మండల పరిధిలోని పిట్లం, జగదాంబ తండా హాకనాపూర్ గ్రామంలో మండల ప్రత్యేక అధికారి ఏ డి ఏ లక్ష్మిప్రసన్న మొక్కలు నాటడం గ్రామంలో నిర్వహిస్తున్న మురుగు కాల్వలను శుభ్రపరచడం, శ్రమదానం,నీరు నిల్వ ఉండకుండా తీసుకునే చర్యలను పరిశీలించారు. గ్రామాలలో జరుగుతున్న పనులను ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కమలాకర్ గ్రామ ప్రత్యేక అధికారు లు , గ్రామ అధికారులు, పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..

- గొర్లవీడు హైస్కూల్ లో విద్యార్థులకు టై, బెల్ట్, షూస్, ఐడి కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి రూరల్ మండలం గొర్లవీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టై, బెల్ట్, షూస్, ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం ఆ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అంతకుముందు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన వసతులతో పాటు దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం IIIT బాసర లో సీటు పొందిన రూరల్ మండలం నేరుడుపల్లి గ్రామానికి చెందిన మారెపల్లి అక్షిత కు ఎమ్మెల్యే శాలువా కప్పి, పూల బొకే ఇచ్చి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు టై , బెల్ట్, షూస్, ఐడి కార్డులను పంపిణీ చేశారు. అనంతరం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా స్కూల్లో ఎమ్మెల్యే జీఎస్సార్ డీపీవో నారాయణ రావు ఇతర అధికారులు, నాయకులతో కలిసి మొక్కలను నాటారు.

# విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలి హెడ్ కానిస్టేబుల్ రామచంద్రయ్య





**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ/:** మరికల్ : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మరికల్ మండలం తీలేరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పోలీస్ కళాబృందం వారు బాల కార్మిక వ్యవస్థ,సైబర్ నేరాలు, సెల్ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనార్థాలు,రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు మహిళల పై వేధింపులు,లీడర్షిప్ లక్షణాలు,గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ, రోడ్డు భద్రత నియమాలు,పౌరుల హక్కులు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ రామచంద్రయ్య మాట్లాడుతూ... విద్యార్థులు చిన్నతనం నుండి మంచి క్రమశిక్షణతో బాగా చదువుకొనాలని, తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని తోటి విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని చిన్నతనం నుండి ఆటలపై శ్రద్ధ కనబరచాలని ఆటలు ఆడటం వల్ల శారీరకదారోద్యం, చురుకుదనం, తెలివితేటలు పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు ఇంటికెళ్లిన తర్వాత సెల్ ఫోన్ లతో ఎక్కువగా ఉపయోగిస్తున్నారని వాటివల్ల అనార్థాలు ఎక్కువ జరుగుతున్నాయని కావున విద్యార్థి దశలో సెల్ఫోన్లకి దూరంగా ఉండాలని తెలిపారు. మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసిన ధైర్యంగా పోలీసులకు తెలుపాలని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల అప్రమోత్తంగా ఉండాలని సూచించారు. తోటి మిత్రులకు ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, రుఖ్య నాయక్, కళ్యాణి, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం విజయవంతం చేయాలి.. ఎంపీడీవో లక్ష్మప్ప



**అక్షర విజేత నంగునూరు:-** నంగునూరు మండల్ వెంకటాపూర్ గ్రామంలో ఏడవ రోజు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ గ్రామాన్ని ఎంపీడీవో లక్ష్మప్ప, సూపర్డెంట్ ప్రభాకర్ రావు, మండల్ పంచాయతీ ఆఫీసర్ సత్యనారాయణ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ హర్షద్ పాల్గొన్నారు. గ్రామంలోని స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమ పనులు పరిశీలించడం జరిగింది. అనంతరం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించడం జరిగింది . గ్రామంలో మరియు పాఠశాలలో ఉన్నటువంటి వివిధ వ్యర్థాలను తొలగించిన తీరును పరిశీలించి సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విద్యార్థులకు సూచనలు చేయడం జరిగింది. మురుగుకాల్వలు పూడిక తీయాలని, వర్షపు, మురుగునీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ ల్లోకి మళ్లించాలని,లోతట్టు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, రోడ్లపైగుంతలను మట్టితో పూడ్చాలని, మురుగుకాల్వల్లో నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.అనంతరం అంగన్వాడి సెంటర్ ను సందర్శించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. మెనూ ప్రకారం భోజనాలు వడ్డిస్తున్నారా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే హ్యాండ్ వాష్ ఎలా చేస్తున్నారో అడిగి తెలుసుకోవడం జరిగింది. వర్షాకాలమైనందున శుభ్రత విషయంలో పలు జాగ్రత్తలు తీసుకొని పిల్లలకు ఎలాంటి జబ్బులు రాకుండా చూసుకోవాలని అన్నారు. తర్వాత కిచెన్ రూమ్ ను పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలనిరుచికరమైనటువంటి వంటలు పిల్లలకు అందించాలని మధ్యాహ్న భోజన సిబ్బందికి తెలియజేయడం జరిగింది. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామరాజు మరియు విష్ణువర్ధన్ రెడ్డి, నాగేశ్వరరావు, రమేష్, రజనీకాంత్ ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ లక్ష్మి ,ఏఎన్ఎం స్వర్ణలత, ఆశ వర్కర్ లలిత మరియు పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛ ధనం- పచ్చదనం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పరకాల పట్టణాన్ని సుందర పట్టణముగా తీర్చిదిద్దాలి

**- పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**





**అక్షర విజేత / పరకాల ప్రతినిధి :** పరకాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు,అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఇంకుడు గుంత నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు

ప్రతి గ్రామం,పట్టణాల లోని వార్డులలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలని,నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం తాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం, వీధి దీపాలు,సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యం తో విజయవంతంగా నిర్వహించాలన్నారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి అని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు .గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి భవిష్యత్లో ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకునేలా ప్రజలంతా ముందుకు రావాలన్నారు.ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో పల్లెలు, పట్టణాల్లో స్వచ్ఛ ధనం-పచ్చదనం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందనిన్నారు.పారిశుధ్యం, గ్రీనరీని పెంచడమే లక్ష్యంగా రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆగస్టు 7న మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, ఆగస్టు 8న సీజనల్ వ్యాధుల నియంత్రణపై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, ఆగస్టు 9న డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు.స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని అన్నారు.ప్రతి గ్రామానికి,మండల స్థాయి అధికారిని,మున్సిపల్ వార్డులకు గెజిటెడ్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారని తెలిపారు గ్రామాలు, వార్డులలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను ప్రత్యేక అధికారులు పర్యవేక్షించి నివేదికలను ఎప్పటికప్పుడు అధికారులకు సమర్పించాలని పేర్కొన్నారు.స్వచ్ఛదనం పచ్చదనం కోసం ఏర్పాటు చేసిన బృందాలు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని అన్నారు అన్ని ప్రభుత్వ సంస్థలను పరిశుభ్రంగా ఉంచి మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంచాలని ఆదేశించారు.డెంగ్యూ ,మలేరియా జ్వరాలు ప్రబలకుండా చెర్యలు తీసుకుంటూ ప్రతిరోజు ఫాగింగ్ చెయ్యాలి అన్నారు.భవిష్యత్తులో సైతం గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛదనం - పచ్చదనం కొనసాగేందుకు ఇక పై ప్రతి నెలలో 3వ శనివారం స్వచ్ఛదనం- పచ్చదనం దినంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు రెగ్యులర్ గా పర్యవేక్షణ చేయాలని సూచించారు .మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని అన్నారు ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలని అన్నారు.

# తెలంగాణలో చేనేతకు ఘనమైన చరిత్ర ఉంది

**-చేనేత వస్త్రధారణ భారతీయ సంస్కృతి సాంప్రదాయం.**

**-చేనేత సహకార సంఘం ప్రెసిడెంట్ చింతల వెంకటయ్య.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. :** చేనేత వస్త్రాదారణ భారతీయ సంస్కృతి సాంప్రదాయమని, అగ్గిపెట్టిలో పట్టే చీరను నేయడం చేనేత కార్మికుని గొప్పతనం అని పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ ఉన్ని చేనేత సహకార సంఘం ప్రెసిడెంట్ చింతల వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో చింతల వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చింతల వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణలో చేనేతకు ఘనమైన చరిత్ర ఉందని, చేనేత రంగంపై వేల కుటుంబాలు ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నావని అన్నారు. ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను ధరించి, చేనేత కార్మికులను ప్రోత్సహించాలని తెలిపారు. చేనేత కార్మికులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేనేత సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ క్రీడా సామాగ్రి పంపిణీ

**-చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి -డీఈవో శ్రీనివాసరెడ్డి**



**అక్షర విజేత కొండపాక :** చదువుతోపాటు క్రీడల్లోనూ నైపుణ్యం పెంపొందించుకోవాలని సిద్దిపేట విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొండపాక మండలం సిరసనగండ్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు అనంత రామారావు అందించిన ఆర్థిక సహాయంతో క్రీడా సామాగ్రి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న డీఈవో మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో నైపుణ్యం సాధించి మంచి క్రీడాకారులుగా తయారు కావాలన్నారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. చక్కగా చదువుకొని విజ్ఞానం పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.. ఫోన్ లకు, టీవీలకు దూరంగా ఉండి చదువు పైనే శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎం ఈ ఓ శ్రీనివాసరెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెద్ది విఠల్ , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులకు క్రీడా దుస్తులు సామాగ్రి కి ఆర్థిక సహాయం అందజేసిన అనంతరామారావు కు కృతజ్ఞతలు తెలిపారు.

# పిట్లంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా కార్యదర్శి నీల కంటి సంతోష్ మాట్లాడుతు దేశంలో వ్యవసాయ రంగం తర్వాత రెండో పెద్ద పరిశ్రమ చేనేత పరిశ్రమ. నేడు చేనేత పరిశ్రమ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమను అభివృద్ధి చేయాలని,కార్మికులకు ఉపాధి కల్పించాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుర్రపు బాలరాజు మరియు చేనేత సంఘం సభ్యులు లోక మనోహర్, గూడ నరసింహులు, చుక్కల తీర్థం శంకర్, శ్రీనివాస్, కాల్వ రమేష్, గుర్రపు విట్టల్, రాములు, గుర్రపు నారాయణ ,కృష్ణ,గణేష్,రాజన్న, వెంకటేశం,గోపాల్,సత్యం,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ వాహనం చోరీకి యత్నం

**అతివేగంతో వెళ్లి డివైడర్ కు ఢీ**




**అక్షర విజేత కొండపాక :** అంబులెన్స్ చోరీకి యత్నం చేసి అడ్డంగా దొరికిపోయాడు. కొండపాక గ్రామానికి చెందిన నవీన్ అనే వ్యక్తికి చెందిన ప్రైవేటు అంబులెన్స్ సిద్దిపేట లో నిర్వహిస్తున్నాడు. అందులో భాగంగా ఓ ప్రైవేటు ఆసుపత్రి వద్ద నిలిపి లోపలికి వెళ్ళాడు. వాహనానికే తాళం చెవి ఉండడంతో గుర్తుతెలియని వ్యక్తి అంబులెన్స్ ను తీసుకొని సిద్దిపేట నుంచి హైదరాబాద్ వైపు అతివేగంగా వెళ్ళాడు. దుద్దెడ దాటి హైదరాబాద్ వైపు ముందుగా టోల్ గేట్ ఉందని భావించి దొరికిపోతానని యూటర్న్ చేసుకొని మళ్లీ సిద్దిపేట వైపు వెళ్తూ దుద్దెడ శివారులో డివైడర్లకు ఢీకొట్టాడు. దాంతో అంబులెన్స్ వాహనం పూర్తిగా ధ్వంసం అయింది. చోరీకి యత్నం చేసిన వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను టోల్ గేట్ అంబులెన్స్ లో సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. రేభర్తి కి చెందిన అశోక్ గా గుర్తించారు.

# పర్యావరణ పరిరక్షణయే స్వచ్ఛధనం పచ్చదనం



**అక్షర విజేత పిట్లం.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి స్వచ్ఛతనం పచ్చదనం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం గ్రామ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో చెట్లు నాటారు మరియు గ్రామ ప్రజలందరికీ ఇంటింటికి చెట్లు పంపించేశారు ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద చెట్లు నాటుకోవాలని పర్యావరణ పరిరక్షణ మానవ మానవులకు చెట్లే కీలకమైన పాత్ర పోషిస్తాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు అంగన్వాడీ టీచర్ మంగమ్మ ఆశా వర్కర్ భూలక్ష్మి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూపాల శంకర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గుప్తా కార్యకర్తలు నాయకులు కుమ్మరి రాజు, విట్టల్, లక్ష్మా గౌడ్, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల పై అవగాహన



అక్షర విజేత పిట్లం : తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాలపై పిల్లల తల్లిలకు అవగాహన కల్పించారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం గౌరారం గ్రామంలో నీ అంగన్వాడి సెంటర్లో టీచర్ మంగమ్మ తల్లిపాలపై తల్లిలకు అవగాహన కల్పించారు. సందర్భంగా పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని తప్పనిసరిగా రోజు శిశువుకు పాలు పట్టించాలని అప్పుడే పుట్టిన శిశువుకు ముర్రు పాలు తప్పనిసరిగా పట్టించాలని శిశు వు ఆరోగ్యానికి ఎంతో శ్రేష్టమైనవని తల్లులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంగమ్మ ఆశ వర్కర్ భూలక్ష్మి మరియు శిశువు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కోమటి చెరువు తండాలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం



అక్షర విజేత పిట్లం : కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని కోమటి చెరువు తాండ గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛతనం పచ్చదనం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం రోడ్లు డ్రైనేజీలు శుభ్రపరిచే కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచుకోవాలని చెత్త పారవేయకుండా చూసుకోవాలని మరియు నీటి కుళాయిలలో నీరు నిలవకుండా పరిశు భ్రత పాటించాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మరియు ఆశ వర్కర్ అంగన్వాడి టీచర్ నాయకులు రవీందర్ నాయక్, సావాయి సింగ్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాల వారోత్సవాల పై అవగాహన



అక్షర విజేత పిట్లం. : తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాలపై పిల్లల తల్లిలకు అవగాహన కల్పించారు. కామారెడ్డి జిల్లా పిట్లం గ్రామంలో నీ ఫస్ట్ అంగన్వాడి సెంటర్లో టీచర్ రాధా తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఆగస్టు ఒకటి నుండి 8వ తారీఖు వరకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా తల్లిపాలపై తల్లిలకు అవగాహన కల్పించారు. సందర్భంగా పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని తప్పనిసరిగా రోజు శిశువుకు పాలు పట్టించాలని అప్పుడే పుట్టిన శిశువుకు ముర్రు పాలు తప్పనిసరిగా పట్టించాలని శిశు వు ఆరోగ్యానికి ఎంతో శ్రేష్టమైనవని తల్లులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రాధ ఏఎన్ఎం రాజేశ్వరి ఆశ మమత మరియు శిశువు తల్లులు లాస్య స్వాతి శ్రీజ రాంబాయి నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబంలో జన్మించిన మణిరత్నం

**-కేసాగాని మహేష్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు**




అక్షరవిజేత,దేవరకొండ : నిరుపేద కుటుంబంలో జన్మించిన కేసాగాని మహేష్ తన విద్యాభ్యాసం పదవ తరగతి ఇంటర్ అభ్యాసం నేరేడుచర్ల గ్రామంలో చేశారు తదనంతరం బీటెక్ కోదాడలో పూర్తి చేశారు ఎంబీఏ కూడా కంప్లీట్ చేసి ఏఆర్ కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూ పరీక్షలకు హాజరు కావడం ఎంతో కష్టపడి చదివి రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించి తన చిన్నతనం నుంచి చదువులో చురుగ్గా ఉండి నిరుపేద కుటుంబంలో చదువులకు ఎన్నో అవసరాలను దిగమించుకొని తన విద్యాభ్యాసం పూర్తి చేసి ఈ స్థాయిలో ఉండడం నాకు చాలా సంతోషంగా ఉంది నిరుపేద కుటుంబంలో పుట్టి ఎంతో కక్షతో చదివి ఈ స్థాయిలో ఉన్నాను అని అన్నారు

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి : వనపర్తి కనిమెట్ట గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు రంగారెడ్డి మనవడి జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీ-మంత్రి నిరంజన్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం గోపాల్ పేట నమస్తే తెలంగాణ విలేఖరి రాధాకృష్ణ తండ్రి రిటైర్డ్ ఫారెస్ట్ ఎస్.ఓ జనంపల్లి.గోపాల్ రెడ్డి దశదిన ఖర్మ పొలికేపాడు గ్రామములో జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## "సైబర్ జాగురుకత దివాస్" ను పురస్కరించుకొని..

## జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో సైబర్ నేరాల అవగాహన కార్యక్రమాలు

**-సైబర్ నేరగాళ్ళు పన్నిన ఉచ్చులో పడొద్దు..**

**అనవసర లింకులు, apk ఫైల్స్ ఓపెన్ చేయకూడదు.**

**-సైబర్ నేరాలను అరికట్టడానికి అవగాహన ఒక్కటే మార్గం.. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్.**





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి. శిఖాగోయల్ ఐ.పి.యస్. ఆదేశానుసారం, సైబర్ నేరాలను అట్టడానికి ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగురుకత దివాస్ పేరుతో మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

సైబర్ క్రైమ్ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య అని, సైబర్ నేరాలకు గురి అవుతున్న వాళ్ళల్లో అధికంగా విద్యావంతులే ఉండటం దురదృష్టకరం అన్నారు. సైబర్ నేరగాళ్లు మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ప్రభుత్వ స్కీమ్స్, నకిలి కరెంట్ బిల్, ఆన్లైన్ లో కొరియర్, లోన్ యాప్ , వివిధ రకాల apk ఫైల్స్ పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయక ప్రజలను సైబర్ బాధితులుగా చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఏదైనా కొత్త లింక్ ఓపెన్ చేసే ముందు ఒకటికి, రెండు సార్లు చెక్ చేసుకోవాలని, కొరియర్, పార్సిల్ పేరుతో వచ్చిన కాల్స్ కు OTP చెప్పారాదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్లు మారువేషంలో పొంచి ఉంటారాని గుర్తించాలన్నారు. సైబర్ మోసాల నుండి తప్పించుకోవడానికి అవగాహన ఒక్కటే మార్గమని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రూపేష్ సూచించారు. సైబర్ మోసాలకు గురి అయినట్లయితే వెంటనే 1930 కి కాల్ చేసి గాని, NCRP పోర్టల్ నందు లాగిన్ అయి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.

## ఘనంగా టీయుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



అక్షర విజేత, శంకర్ పల్లి : టి యు టి యఫ్ 14వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శంకర్ పల్లి మండల వనరుల కేంద్రంలో టి యు టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రఘునందన్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేయడమే తమ లక్ష్యం అని ఆయన తెలియజేశారు. తమ విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకొని, ప్రమోషన్స్, ట్రాన్స్ఫర్స్, నిర్వహించినందుకు పాఠశాలలకు స్కావెంజర్ లను నియమించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. టి యు టి ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మునీర్ పాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలుచేయాలనీ డిమాండ్ చేశారు. వేరే జిల్లాల నుంచి రంగారెడ్డి జిల్లాకు స్పౌస్, ఇతర కారణాలతో నిబంధనలకు విరుద్ధంగా వచ్చే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టి యు టి ఎఫ్ శంకర్ పల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ. సుదర్శన్, వి. శ్రీనివాస్ చారి, చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి శివానందం, ఉపాధ్యాయులు డి. అంజయ్య, శ్రీనివాస్ రాజు, బి.దేవేందర్ రెడ్డి, నారాయణ, వెంకటేశ్వరరావు, నరేందర్ రెడ్డి, శంకరయ్య, జగదీశ్వర్, మోహన్ రెడ్డి, వరప్రసాద్, మాధవి, జ్యోతిర్మయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆంగ్లంలో బోధించాలి

**-దోమల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి**

**- ఊరికి ఇరువైపులా మొక్కలు నాటాలి.**

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి : వర్షాకాలంలో దోమలు వ్యాప్తి కాకుండా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.

స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని బాలానగర్ కుమ్మరికుంట లో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి గంబుజియా చేపలను వదిలారు. దోమల లార్వ ను ఆహారంగా తీసుకునే గంభుజియ చేపల్ని నిలువ మురుగు నీటిలో వదలాలని మున్సిపల్ కమిషనర్ ను సూచించారు. దోమల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వార్డులలో డ్రైన్ లు శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గొపాల్పేట మండల కూడలి రోడ్డుపక్కన మొక్కలు నాటిన కలెక్టర్.రోడ్డుకి ఇరువైపులా ఒకే రకమైన పెద్ద మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించే బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.అనంతరం రేవల్లి మండలంలో పర్యటించిన కలెక్టర్ చెన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. 11.5 లక్షల వ్యయంతో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల మౌలిక వసతులు ఏర్పాట్లను పరిశీలించారు.

పాఠశాలలో తాగునీరు కు ప్లాస్టిక్ నల్లాలు బిగించటం అవి అప్పటికే కొన్ని పాడైపోవడం గమనించిన కలక్టర్ వెంటనే స్టీల్ నల్లాల పెట్టించాలని ఆదేశించారు.ప్రతి తగతి గదిలో 4 ట్యూబ్ లైట్లు, 2 ఫ్యాన్ లు పాటించాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ ఒక చిన్న గణిత లెక్కను ఇచ్చి పరిష్కరించమని విద్యార్థులను సూచించారు. ఇచ్చిన చిన్న లెక్కను పరిష్కరించనందున కలక్టర్ యం. ఈ . ఒ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పై సరైన పర్యవేక్షణ చేయాలని,అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కస్తూరిబా పాఠశాలను సందర్శించిన కలెక్టర్ కస్తూర్బా పాఠశాలను సందర్శించిన కలక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా పాఠశాలకు వెళ్లే దారికి సి. సి రోడ్డు, భవనం ముందు గ్రౌండ్ లేవలింగ్, స్ట్రీట్ లైట్లు, డ్రైన్ వాటర్ బయటికి వెళ్ళడానికి కాలువ, లైట్లు, సి.సి కెమెరాల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ డి. ఈ శ్రీనివాస్ ను ఆదేశించారు. వంట గది, డైనింగ్ హాల్ ను పరిశీలించారు.ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా కలక్టర్ కస్తూర్బా పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు గణితం లెక్కను విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా, జీవితాంతం గుర్తిండిపోయే విధంగా బోధించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను తెలుసుకున్న కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదవాలని.సూచించారుఅనంతరం రేవల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. రిజిస్టర్ లు పరిశీలించి గదులు, పరిసరాలు పరిశీలించారు. పనికిరాని చెత్త, పరిసరాలు శుభ్రం చేయించాలని పంచాయతీ సెక్రటరీనీ ఆదేశించారు. డాక్టర్లతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్థానిక శాసన సభ్యులు తో పాటు మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, వనపర్తి ప్రత్యేక అధికారి యాదయ్య, వైద్య అధికారి డా . సాయినాథ్ రెడ్డి, రేవల్లి తహసిల్దార్ కే. లక్ష్మి దేవి, ఎం ఈ ఓ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీరాజ్ శ్రీనివాసులు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

## ఎస్సై గోపాల్ ,శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలని కొల్లాపూర్ పట్టణ -2 ఎస్సై గోపాల్ అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత రక్షణ, సైబర్ క్రైం, ఆన్‌లైన్ మోసాలు అంశాలపై బుధవారం శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై గోపాల్ , అవగాహన సదస్సు నిర్వ హించారు అనంతరం.శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను పోలీస్ శాఖ ఏర్పాటు చేస్తుందని సైబర్ నేరాల బారీన పడకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువకులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా క్రమశిక్షణతో చదువుకుని స్థిర పడాలని చెప్పారు. ఆపదలో ఉన్న వారు టోల్ ఫ్రీం నంబర్లు 108, 100, 1093, 181లకు ఫోన్ చేసి పోలీసు, ఇతర శాఖల యంత్రాంగం సేవలను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలోకళాశాల హెడ్ కానిస్టేబుల్ కిషన్ సింగ్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీని సన్మానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. వనపర్తి పట్టణ నూతన నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సదుర్ల.చిన్న,ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సోనాయిల.గోవిందు లను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులసంఘాలు ఐక్యతతో పనిచేసి జాతిఅభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.నాయి బ్రాహ్మణలకు కె.సి.ఆర్ ప్రభుత్వం అనేక రాయితీలు కలిగిన సంక్షేమ పథకాలు ఇచ్చిందని తాను కూడా మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.నూతన కమిటీని అభినందించి రావుల.చంద్రశేఖర్ రెడ్డి.
నూతనంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ కమిటీకి మాజీ ఎం.పి రావుల.చంద్రశేఖర్ రెడ్డి శు భాకాంక్షలు తెలియజేశారు.ఐక్యంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల. అశోక్,మాణిక్యం,చంద్రశేఖర్ నాయక్,మహేశ్వర్ రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సదుర్ల.రమేష్, మనిగిల్ల. సత్యం,కోకిల.వెంకటేష్, సదుర్ల. ఆంజనేయులు,సంపత్,సిమ్లా.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు జనసేన పార్టీ అండగా ఉంటుంది

**-జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డి గర్ల సువర్ణరాజు**



అక్షర విజేత, గోపాలపురం,: గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం
ఎర్నగూడెంలోని ఈమధ్య షార్ట్ సర్క్యూట్ వల్ల అడబాక రాము మరియు రామలక్ష్మి వారి గృహము అగ్ని ప్రమాదంలో కాలి బూడిద అయ్యింది. ఈ ప్రమాదంలో ఇంట్లోనీ బట్టలు, నిత్యవసర వస్తువులు, దాచుకున్న నగదు, గృహ పరిరక్షణ పరికరాలన్నీ దగ్ధమై బూడిద అయ్యాయి. వీరికి అండగా మేమున్నామంటూ. జనసేన పార్టీ తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి దేవరపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కాట్నం గణేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు సందర్శించి పరామర్శించడం జరిగింది. బాధిత కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ తరపున తక్షణ సహాయంగా 10వేల రూపాయలు వారికి అందించడం జరిగింది. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం జనసేన పార్టీ యొక్క మూల సిద్ధాంతం అలాగే భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయుటలో భాగంగా మొదటగా వీరికి మంజూరు చేయిస్తామని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్. డి సువర్ణరాజు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బల్లా రాము, నూతల కరుణాకర్, వీర మహిళ పుట్టా జయలక్ష్మి, సూరిబాబు, స్వామి, అయ్యప్ప, ఉన్నమట్ల రాజు, కే సత్యనారాయణ, జి శ్రీను తదితర జనసేన శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిజెపి దేవరకొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో 10 వ జాతీయ చేనేత దినోత్సవం



అక్షరవిజేత, దేవరకొండ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణం పాత రామాలయం వీధికి చెందిన చేనేత కార్మికురాలు పున్న వసంతను శాలువతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ మాట్లాడుతూ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 2014 లో అధికారంలోకి వచ్చిన నాటి నుండి గత పది సంవత్సరాలుగా జాతీయస్థాయిలో చేనేత దినోత్సవం జరపడమే కాకుండా చేనేత కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని అన్నారు. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేనేత మరియు ఖాది వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించడం ఖాదీని, చేనేత వస్త్రాలను ధరించాలని చెప్పడం ద్వారా దేశ ప్రజలలో ఖాదీ చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని, తద్వారా చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడ్డాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల్ల వెంకటేష్, నా రోజు పద్మ, రెడ్డి శంకర్, జల్దా భాస్కర్,పులిజాల ఆదిత్య, జెల్లా గీతా రాణి, నారాయణదాసు చండీశ్వర్, ఇడం రవికుమార్, గంజి హరికుమార్, అప్పం అజయ్, వనం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు యూనిఫామ్ అందజేత

**-దాత శ్రీకాకుళపు కాశీ విశ్వనాథ్ విశ్వనాథం**



అక్షర విజేత, గోపాలపురం,: గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలోని యర్నగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు 35 మందికి స్థానిక పారిశ్రామికవేత్త శ్రీకాకొళపు కాశీవిశ్వనాథం అందించిన రూ 20,000/-లు మరియు పార్డ్ ఇండియా సంస్థ అందించిన రూ 17,000/-ల ఆర్థిక సహాయంతో ప్రతి ఒక్కరికి రెండు జతల ఉచిత యూనిఫామ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపత్యంలో బుధవారం స్థానిక కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గద్దే శ్రీనివాసరావు,పారిశ్రామికవేత్త ఎస్.కాశీ విశ్వనాథం,పార్డ్ అధికార ప్రతినిధి డి.అచ్యుత రావు తదితరులు విద్యార్థులకు సదరు యూనిఫామ్ దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి గౌరవ ప్రతినిధి దుగ్గిరాల వీరసత్యం,మహిళా ప్రతినిధి పుట్టా వీరమణి,సభ్యులు బోడపాటి నాగదుర్గారావు, టిడిపి గ్రామ అధ్యక్షులు బొల్లిన విజయ భాస్కర్,బి.జె.పి.నాయకులు మండా జనార్ధన రావు,జనసేన నాయకులు పుట్టా శ్రీని వాస రావు,పార్డ్ ఇండియా ప్రతినిధులు ఎస్. వెంకట్రావు,కె.బాబురావు,కళాశాల ప్రిన్సిపాల్ చత్రపతి శివాజీ,తదితర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# లికళత్తూరులో మృతురాలి సంధ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే ఆధిమూలం !

**-బాధిత పిల్లలకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ ఎమ్మెల్యే భరోసా !**





అక్షర విజేత కేవీబి పురం : కెవిబి పురం మండలం కళత్తూరులో వివాహిత సంధ్య(31) పది రోజుల క్రితం మరణించింది.సంధ్యకు భర్త శ్రీనివాసులు, కుమార్తె వి.జనిష(10), కుమారుడు వి.విహాన్(7) లు ఉన్నారు. ఇందులో జనీష 5వ తరగతి, విహాన్ 2వ తరగతి స్థానిక ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్నారు.తల్లి మరణించడంతో పిల్లలు పరిస్థితి దారుణంగా తయారయ్యింది.
సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం ఉదయం మృతురాలి స్వగ్రామమైన కళత్తూరుకు చేరుకొని భర్త శ్రీనివాసులు, పిల్లలు వి.జనిష, వి.విహాన్ లను పరామర్శించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంధ్య కుటుంబాన్ని అన్నీ విధాలుగా ఆదుకుంటామని, పిల్లలు ఇద్దరినీ మోడల్ స్కూల్ లేదా రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించి మెరుగైనవిద్యనందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యకులు రామాంజులు నాయుడు,కనుపర్తి గోపినాథ్ రెడ్డి, కళతుర్ యు వనాయకులు గోవర్ధన్ యాదవ్, వైస్ ఎంపీపీ మణి, ఎక్స్ ఎంపీటీసీ పరమశివన్,అవసరం సురేష్ ,వెట్టి చంద్ర,వెట్టి విజయ్,వెట్టి విమల్,వెట్టి బాబు,జనసేన నాయకులు టీడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గుడుంబాను ఉపేక్షించేది లేదు

- **సారా తయారి, విక్రయం చేస్తే కఠిన చర్యలు**
- **అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు**
- **మరిపెడ మండలంలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్, పోలీసుల సంయుక్త దాడులు**
- **62లీటర్ల సారాయి, 140కిలోల నల్లబెల్లం, 20కిలోల పటిక స్వాధీనం**



అక్షర విజేత మహబూబాబాద్ ప్రతినిధి : ప్రజల ప్రాణాలను హరిస్తున్న గుడుంబా మహమ్మరిని ఉపేక్షించేది లేదని, సారా తయారు చేసిన, విక్రయించిన చట్టపరమైన చర్యలు తప్పవని అసిస్టెంట్ కమిషనర్ నాగేందర రావు హెచ్చరించారు. బుధవారం తెల్లవారుజామున మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని సోంలా తండా, బాల్య తండా, దుబ్బతండాల్లోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 62 లీటర్ల సారాయి, 140కిలోల బెల్లం, 20కిలోల పటిక స్వాధీనం చేసుకుని, 1100లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఈ తయారీకి సంబంధించిన 10మందిపై కేసు నమోదు చేసి ,మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారు. అదేవిధంగా ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ నిషేధిత నల్లబెల్లం, సారాయి వ్యాపారాలు చేస్తే ఎంతటి వారినైనా చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మానుకోట జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. సారాయి మహమ్మారితో చాలా కుటుంబాలు వీధిన పడ్డాయని, ప్రజలు దీనికి దూరంగా ఉండాలని సూచించారు. నిషేధిత నల్లబెల్లం రవాణా చేసినా, విక్రయాలు జరిపిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిషేధిత కార్యకలాపాలపై నిఘా ఉంచామన్నారు. అనంతరం ఆయా తండాల్లో సారా వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ దాడుల్లో మానుకోట జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కిరణ్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ప్రవీణ్, ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరెడ్డి, ఎసైలు నీరజ, నాగయ్య , మరిపెడ ఎసై గంద్ర సంతోష్, పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# భూదాహంతోనే పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ బొమ్మలు : ప్రత్తిపాటి

**-మూడు పూటలా పేదవాడి ఆకలి తీర్చేలా అన్న క్యాంటీన్లలో ఏర్పాట్లు: ప్రత్తిపాటి**

**-చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్ భవనాలను పరిశీలించిన ప్రత్తిపాటి**



**అక్షర విజేత చిలకలూరిపేట :** అంతులేని భూదాహంతోనే మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజల ఆస్తుల పాస్ పుస్తకాలు, సర్వే రాళ్లపై తన బొమ్మలు వేసుకున్నారని కూటమి ప్రభుత్వం ఆ తప్పులన్నీ సరిచేస్తోందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన కొత్త పాస్ పుస్తకాలు ఎవరి భూములు వారివే అన్న నమ్మకాన్ని కలిగిస్తాయని, ఆ దిశగా నిర్ణయం తీసుకున్న మంత్రివర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారాయన. ఇప్పటికే ఎన్నికలకు ముందుఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశామని, తాజా నిర్ణయంతో ఇక ప్రజలంతా నిశ్చింతగా ఉండొచ్చన్నారు. అదే సమయంలో ఇచ్చిన మాట మేరకే స్థానిక సంస్థల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించడం కూడా ఎంతోమందికి మేలు చేయనుందన్నారు ప్రత్తిపాటి. బుధవారం చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ పనులను ఆయన పరిశీలించారు. స్థానిక గడియార స్తంభం సెంటర్, ఎన్ఆర్‌టీ సెంటర్, అడ్డరోడ్ సెంటర్‌లోని అన్న క్యాంటీన్ భవనాలను పరిశీలించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆకలి ఎలా తీర్చాలని చంద్రబాబు గత ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు పెడితే, వారి ఆస్తులు ఎలా దోచుకోవాలా అని దుర్బుద్ధితో జగన్ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, పాస్ బుక్కులు, సర్వే రాళ్లపై తన బొమ్మలు తెచ్చారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఇచ్చిన హామీ మేరకే ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు పునఃప్రారంభిస్తు న్నామని... పేదలకు మూడు పూటల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఇకపై ఈ కార్యక్రమం సాగ బోతోందన్నారు ప్రత్తిపాటి. ఇలాంటి అన్న కేంద్రాల మూతతో జగన్‌రెడ్డి పైశాచికత్వం ఈ రాష్ట్ర ప్రజలకు ఐదేళ్లలో అర్థమైందన్నారు. తెదేపా ప్రభుత్వం వచ్చే వరకు చిలకలూరిపేటలో సొంత నిధులతో 2అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదవాడి కడుపు కూడా నింపడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ద్వారానే 3 అన్న క్యాంటీన్లను నిర్వహించనున్నాం అని తెలిపారు ప్రత్తిపాటి. ఒక పట్టణంలో 3 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం రాష్ట్రంలో చాలా అరుదని, ఆనాడు తాను మంత్రిగా ఉన్నప్పుడు చిలకలూరి పేటకు 3 అన్న క్యాంటీన్లను తీసుకురావడం జరిగిందన్నారు. అలానే త్వరలోనే ప్రత్యేక డ్రైవ్ ద్వారా చిలకలూరిపేట పట్టణంలో మూకుమ్మడిగా ఆక్రమణలు తొలగిస్తామన్నారు. ఏ వార్డుకు ఆ వార్డులో రోడ్లపై ఆక్రమణలకు పాల్పడ్డారో వాటిని తొలగిస్తామన్నారు. ఇప్పటికే ఆక్రమణల తొలగింపునకు కార్యాచరణ మొదలుపెట్టామని, ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి అక్రమ నిర్మాణాలను తొలగించుకోవాలని సూచించారు. లేకపోతే మున్సిపల్ సిబ్బందే వాటిని తొలగిస్తారన్నారు. ఈ 2, 3 రోజుల్లో అన్ని సచివాలయాల సిబ్బందికి కలిపి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏ వార్డుకు ఆ వార్డులో ప్రజల సౌకర్యార్థం ఆక్రమణలను తొలగిస్తామని, 10 మందికి బాధ కలిగించవచ్చునేమో గానీ 90 శాతం మంది ప్రజలు సంతోషంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో ఎవరెవరు రోడ్లపైకి వచ్చి ఆక్రమించుకొని ఉన్నారో వాటన్నింటినీ కూడా తీయించడంతో పాటు రోడ్లపై వాహనాలకు ఎటువంటి అసౌకర్యం, ఆటంకాలు లేకుండా తిరిగేలా వాహనదారులకు ఇబ్బంది లేకుండా సచివాలయాల ద్వారా కమిషనర్ ఆధ్వర్యంలో అవసరమైతే పోలీస్ సహాయంతో రాజకీయాలకు అతీతంగా ఒక ప్రత్యేక డ్రైవ్ చేపడతామని వివరించారు. పట్టణంలోని కొన్ని బజార్లలో ద్విచక్రవాహనాలు వెళ్లడానికి కూడా ఇబ్బందికరంగా ఉందన్నారు. అటువంటి పరిస్థితుల నుంచి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలంటే ఆక్రమణల్లో ఉన్నటువంటి వారు సహకరించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేయడమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు. ఆక్రమణల్లో ఉన్నవారు కూడా సహకరించాలని కోరారు.

# సిటీ బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే

**-ఆర్టీసీ బస్సు నడిపిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.:** వనపర్తి పట్టణంలో సిటీ బస్సు ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తొలగిపోతాయని గుర్తించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలో లోకల్ సర్వీసును బుధవారం ప్రారంభించారు.

ఆయన ఒక నూతన ఎమ్మెల్యే హంగు ఆర్భాటం నేను ఎమ్మెల్యే నన్నా అహంభావం ఆయనలో మచ్చుకైన కనిపించవు.సాధారణ ప్రజానికంతో సామాన్యుడిలా కలిసిపోతాడు.విద్యార్థుల, ఉద్యోగుల ప్రజల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని వనపర్తి పట్టణంలో సిటీ బస్సు ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తొలగిపోతాయని గుర్తించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలో లోకల్ సర్వీసును ప్రారంభించారు.

ప్రారంభించారు అంటే ఏదో రిబ్బన్ కట్ చేసి వెళ్ళిపోలేదు ఆయన పట్టణంలో 10 కిలోమీటర్ల బస్సును డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లారు.ఎమ్మెల్యే డ్రైవింగ్ చేస్తున్నాడన్న విషయం ఒక్క నిమిషంలో పట్టణ మొత్తంలో హాట్ టాపిక్ గా మారిపోయింది.

దాంతో డ్రైవింగ్ చేసే ఎమ్మెల్యేలను చూసేందుకు పట్టణవాసులు, ప్రజలు ఎగబడి పోయారు. ప్రజలతో మమేకమే ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి వనపర్తి ఎమ్మెల్యేగా రావడం వనపర్తి నియోజకవర్గానికి శుభసూచకమని వారు ఎమ్మెల్యేని అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని మొదటగా వనపర్తి పట్టణ విద్యార్థుల, సామాన్య ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఈ బస్సును ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, పీసీసీ డెలిగేట్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త, మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి కృష్ణ నది సమీపంలో

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

**అక్షరజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం బీచుపల్లి కృష్ణ నది సమీపమున అనుమానస్పదంగా వ్యక్తి మృతి స్థానికులు ఇచ్చిన సమాచారం మేరక గ్రామపంచాయతీ పంచాయతీ సెక్రెటరీ రామన్ గౌడ్, స్థానిక ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ , సీఐ రవిబాబు సంఘటన స్థలానికి వచ్చి మృతుని యొక్క ఆధారాలు గుర్తించగా జడ్చర్ల వాసి జగన్మోహన్ వయసు (52) వైశ్య కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు.మృతుడు క్రిమిసంహారక మందు సేవించి మృతి చెందినట్లుగా ఉన్నదని అనుమానం వ్యక్త పరిచారు. స్థానిక ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవిబాబు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి ప్రాథమిక విచారణ జరిపి మృతదేహాన్ని గద్వాల ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగింది.వ్యక్తి మృతికి కారణాలు తెలియాల్సి ఉన్నదని పోలీసు అధికారులు తెలిపారు.



# తెలంగాణ పిఆర్ టియు మండలం అధ్యక్షుడు లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల పురుషోత్తం రెడ్డి ప్రభుత్వ నమోదు



**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ మండలం తెలంగాణ పిఆర్ టియు మండల సంఘం అధ్యక్షుడు లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఆర్ టియు, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, రాష్ట్ర సంపాదక వర్గ సభ్యులు బాకారం జైపాల్ రెడ్డి ,రాష్ట్ర అసోసియేట్ రాం నరసింహ రెడ్డి ,జిల్లా అసోసియేట్ మధుసూదన్ రెడి,పిఆర్ టి యు, సీనియర్ నాయకులు నాగప్ప ,కిష్టప్ప ,జిల్లా కార్యదర్శి హుస్సేన్, మండల కార్యవర్గ సభ్యులు నరేందర్ రాజేశ్వర్ భాను ప్రకాష్ ,ప్రభు, మరియు ప్రాథమిక పాఠశాల అంతారం ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్ ,ప్రాథమిక పాఠశాల మల్కాపూర్ గని ఎల్ఎఫ్ఎల్, ప్రధానోపాధ్యా యులు భాభ్య సార్ ,దస్తప్ప, బుధవారం యుపిఎస్ ఉన్నత పాఠశాల అంతారం ప్రాథమిక పాఠశాల గౌతపూర్, జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత ప్రాథమిక పాఠశాల చెంగోల్ ప్రాథమిక పాఠశాల చెంగోల్, ప్రాథమిక పాఠశాల చింతామణి పట్నం, జడ్.పి.హెచ్.ఎస్ , ఉన్నత ప్రాథమిక పాఠశాల బెల్కటూర్ , ప్రాథమిక పాఠశాల కరణ్ కోట్ జడ్.పి.హెచ్.ఎస్, ఉన్నత ప్రాథమిక పాఠశాల కరణ్ కోట్ ప్రాథమిక పాఠశాల కరణ్ కోట్, ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల వడ్డెర బస్తి ,యుపిఎస్,సిరిగిరిపేట్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు పేరు పేరున అందరికీ మండల శాఖ పక్షాన ధన్యవాదములు తెలిపారు.

# రైతులకు న్యాయం చేస్తాం కేఎల్ఆర్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి,మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ తో కలిసి మీర్పేట్ లోని 46 మరియు 61 సర్వేనెంబర్ మరియు బడంగ్పేట్ లోని ఆల్మాస్ కూడా తూముకుంట చెరువు లో గల ఎస్సీల ల్యాండ్ ను వారి కోరిక మేరకు పరిశీలించడం జరిగినది

కొంత కాలంగా గత ప్రభుత్వ హయాంలో కొంతమంది రాజకీయ నాయకులు కుమ్మక్కై హరిజన గిరిజన మరియు ప్రభుత్వ భూములను కొంతమంది అక్రమించడం జరిగినది కేఎల్ఆర్, తీగల కృష్ణారెడ్డి, హెచ్చరిస్తూ ఎవరైనా హరిజన గిరిజన భూముల లో చొరబడితే చట్టరీత్య చర్యలు తీసుకోవాల్సిందిగా రెవెన్యూ మరియు పోలీస్ అధికారులను ఆదేశించారు,గత ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలు గాని పట్టా కాగితాలు గాని ఎటువంటివి చెల్లవని తెలిపారు

తీగల కృష్ణారెడ్డి, మాట్లాడుతూ హుడా చైర్మన్ గా ఉన్నప్పుడు మీర్పేట్ లోని దళితులు సర్వేనెంబర్ 46 61 లోమరియు వ్యవసాయానికి ఆరోజు ఒక బావి తవ్వించ్చి మరియు మోటార్ ఇప్పించడం జరిగినది ఆ రోజు నుండి ఇప్పటి వరకు దళితులంతా ఆ భూములపై వ్యవసాయం చేస్తూ జీవనం సాగించారు గత కొంత కాలం నుండి ఆ భూములపై వేరే వారు కన్ను పడి దళితులపై నుండి ఆక్రమించుకొని కొంతమంది వాటిపై నిర్మాణాలు చేయడం జరిగినది వీటన్నింటిని తొలగించి దళితుల భూములు దళితులు చెందే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి వారిని అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో పలువురు దళితులు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com